Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు


rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి   సంపుటి (Vol) : 7   సంచిక (Issue) : 127   పేజీలు (Pages) : 8   వెల : రూ. 2.00   ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 23 - 11 - 2025

94406 62699   rajadhanivartalu   rajadhaniv   www.rajadhanivartalu.com   RNI No.: APTEL/2019/77985  Postal regd: GTR/114/2025-27   స్థాపితం : 2015

# హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదు.. మోహన్ భాగవత్




**ఇంఫాల్:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందు వులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు.

**ఆర్థిక స్వావలంభన**

దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగాలంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడ కూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించదు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తల వంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండవచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన గళం ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

# శాంతికి బ్రాండ్ అంబాసిడర్‌లా సత్యసాయి బాబా : చంద్రబాబు



**శ్రీసత్యసాయి జిల్లా, (రాజధాని వార్తలు):** లవ్ ఆల్.. సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలని...ఎవ్వరినీ నొప్పించకూడదు అనేది సత్యసాయి బాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనే ఈ ఐదు సూత్రాలను సత్యసాయి బాబా చెప్పేవారని గుర్తు చేశారు. సత్యసాయిబాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందన్నారు. ఆంధ్రా, తమిళ నాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయిబాబా భావించారన్నారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగునీటి ప్రాజెక్టులకు నిధులను సమకూర్చారని ఆనాటి సంగతు లను గుర్తు చేశారు. ఇప్పటికీ అదే స్ఫూర్తిని సత్యసాయిబాబా భక్తులు కొనసాగించడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. సత్య సాయి బాబాతో తనకు మంచి అనుబంధం ఉందని సీఎం గుర్తు చేశారు. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారిని సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోందని సీఎం పేర్కొన్నారు. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్టు అమలు చేసి చూపిస్తోందన్నారు. శాంతికి బ్రాండ్ అంబాసిడర్‌లాగా సత్యసాయిబాబా నిలుస్తారని చెప్పుకొచ్చారు. 7.50 లక్షల మంది వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్టు ద్వారా సేవలందించారని... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదన్నారు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉం దని తెలిపారు. ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారన్నారు. ధనవంతులు, పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారన్నారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయిబాబా ట్రస్టుకు ఉన్నాయన్నారు. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# సిఆర్డిఏ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేత





**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతిలో సిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి, సాధికారత పెంపొందించడం కోసం 26 రోజులపాటు 5 గ్రామాలలో "మైక్రో స్కిల్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్"ను గత నెలలో ప్రారంభించి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గైడ్ ఫౌండేషన్ ఫర్ డెవలప్‌మెంట్ సంస్థ, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, యాక్సెంచర్ సంస్థలతో కలిసి అమరావతిలో నిర్వహించడం జరిగింది. బ్యాచ్‌కు 55 మంది మహిళలు చొప్పున ఉండవల్లిలో 2, మందడంలో 1, అనంతవరంలో 1, శాఖమూరులో 1 బ్యాచ్‌కు మిల్లెట్స్‌తో తినుబండారాలు, జావ, వివిధ రకాల పొడులు, ఇతర పౌష్టికాహారం తయారు చేసేలా శిక్షణ అందజేయడం జరిగింది. ఏపీ సిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్‌డిపి కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న రాజధాని అమరావతి ప్రాంత మహిళలకు సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం శనివారం సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మంత్రి నారాయణ అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఆర్డిఏ కార్యాలయంలో "అమరావతి అమ్మ వంట" పేరుతో శనివారం తినుబండారాల స్టాల్‌ను శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రివర్యులు డా. పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డా. పొంగూరు నారాయణ, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ సిఆర్‌డిఏ కమిషనర్ కె. కన్నబాబు అడిషనల్ కమిషనర్ ఏ,భార్గవతేజ ఈ స్టాల్‌ను సందర్శించి మహిళలు సిద్ధం చేసిన తినుబండారాలను స్వీకరించి, రుచి బాగుందని అభినందించారు. రానున్న కాలంలో అమరావతిని ప్రపంచస్థాయి మౌలికవసతులతో నిర్మిస్తున్నామని, స్థానికంగా నివసించే మహిళలు, యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని, సిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మరిన్ని శిక్షణ, స్వయంఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అడిషనల్ కమిషనర్ ఏ,భార్గవతేజ స్పష్టం చేశారు.

# ఆరునెలల్లో రాజధాని రైతుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

**- స్వార్థం కోసం కొందరు చెప్పే మాటలు నమ్మవద్దు - రైతుల త్యాగాలు, పోరాటాలు మా ప్రభుత్వం మరచిపోలేదు - 98 శాతం మంది రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయింది - గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉండటం వల్లే లంక భూములు తీసుకోవడం లేదు - త్వరలో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తాం - రైతుల సమస్యల పరిష్కార కమిటీ రెండో సమావేశంలో కీలక అంశాలపై చర్చ**



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని రైతుల సమస్యలన్నీ ఆరునెలల్లోగా పరిష్కరిస్తామని త్రీమెన్ కమిటీ హామీ ఇచ్చింది... స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలు ఎవరూ నమ్మవద్దని కమిటీ సభ్యులు సూచించారు..ప్రతి రెండు వారాలకోసారి సమావేశమై రైతుల సమస్యలను పరిష్కరించేలా ముందుకెళ్తామని కమిటీ తెలిపింది...రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ రెండో సమావేశం అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగింది...ఈనెల 10వ తేదీన జరిగిన మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతితో పాటు మరికొన్ని సమస్యలపై కమిటీలో కూలంకుశంగా చర్చించారు... వీలైనంతవరకూ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడంపై ఎక్కువగా దృష్టి సారించారు కమిటీ సభ్యులు...ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ్ తేజ, ఇతర అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ముగిసిన తర్వాత కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. రెండు వారాలకోసారి సమావేశమై సమస్యలు పరిష్కరిస్తాం...కేంద్ర మంత్రి పెమ్మసాని. గత ప్రభుత్వ విధానాలతో రైతులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేసారని గుర్తు చేసారు కేంద్రమంత్రి పెమ్మసాని..రైతుల పోరాటాలు,త్యాగాలు ఎవరూ మరిచిపోలేదన్నారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కొన్ని ఇబ్బందులు వచ్చాయని...వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు..రైతుల ప్లాట్లకు సంబంధించి ఇంకా కేవలం 700 ఎకరాలకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయన్నారు.. ఇప్పటికే 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిపోయిందన్నారు. జరీబు, మెట్ట భూములకు సంబంధించి క్షేత్ర స్థాయిలో వెరిఫై చేసిన తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు..ఇక గ్రామకంఠాల విషయంలో సీఆర్డీఏ నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని....గ్రామ కంఠాలకు సంబంధించి 370 మంది రైతులకు ఇబ్బంది ఉందన్నారు...మరోవైపు లంక అసైన్డ్ భూములకు సంబంధించి ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్ లో ఉందన్న మంత్రి....ఫిబ్రవరిలో తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు...అయితే లంక భూముల్లో ఎలాంటి అభివృద్ధి చేయడానికి వీలులేదని...అయినప్పటికీ రైతులకు న్యాయం చేసే ఉద్దేశంతో ఉన్నామన్నారు. దీంతో పాటు అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ అంశం కేబినెట్ సబ్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. 90 రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేసారు..జనవరి నుంచి 25 గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజిలు, వీధి దీపాలు వంటి మౌళిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

**రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం...నారాయణ,మంత్రి**

అమరావతిలో రైతులకు సంబంధించి అన్ని సమస్యలు 6 నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు..రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు...మరోవైపు భూమిలిచ్చిన రైతుల్లో ఇంకా కేవలం 719 మందికి మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని తెలిపారు.స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలను ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు.

**రైతుల ప్లాట్లలో హద్దు రాళ్లు వేయాలి....ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్**

రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్ల లో సరిహద్దు రాళ్లు వేయాలని కమిటీకి సూచించినట్లు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.... తాగునీటితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేసేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు...గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నారని....డిసెంబర్ నెలాఖరు నుంచి మౌలిక వసతుల పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

# సత్యసాయి బోధనలు లక్షలాది మందికి మార్గం చూపాయి : ద్రౌపది ముర్ము

**శ్రీసత్యసాయి జిల్లా, (రాజధాని వార్తలు):** పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందికి మార్గం చూపాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. శనివారం బాబా శత జయంతి ఉత్సవాల్లో ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి సమాధిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని పేర్కొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాది మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు.



సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. పార్టీ కమిటీల నిర్మాణం, వాటి కూర్పుపై పార్టీ ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల మనోభావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పవన్ సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన నేతలు ఉన్నారని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. అధినేత ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చిస్తోంది పార్టీ కేంద్ర కార్యాలయ బృందం. మరోవైపు పార్టీ శ్రేణులు అందిస్తున్న సూచనలను నమోదు చేస్తున్నారు జనసేన హైకమాండ్.

# "రైతులు పనులు చేస్తే, తెదేపా నాయకులకు చెల్లింపులు" : కాకాణి






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, సర్వేపల్లి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు మరియు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. వరినాట్లు ప్రారంభమవుతున్న తరుణంలో రైతులతో కలిసి పలు విషయాలు చర్చించిన కాకాణి. చిట్టమూరు సుధాకర్ రెడ్డి సతీమణి లీలావతమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి కాకాణి. రైతులతో కలిసి చందాలు వేసుకొని కాలువ పనులు చేస్తే, అవే పనులకు తెదేపా నాయకులు బిల్లులు చేసుకొని భోం చేయడం దుర్మార్గం. సర్వేపల్లిలో సోమిరెడ్డి రైతులను అడ్డుపెట్టుకొని దోచుకోవడాన్ని రైతులు భరించలేకపోతున్నారు. మొక్కుబడిగా కొన్ని చోట్ల పనులు చేసి, అసలు పనులు చేయకుండానే దొంగ బిల్లులు చేసుకుంటూ, సోమిరెడ్డి ఇరిగేషన్‌లో దొంగ బిల్లుల పేరిట కొట్లాది రూపాయలు కొల్లగొడుతున్నాడు. సర్వేపల్లిలో మంజూరైన, చేసిన పనులకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా, ఎక్కడ ఇరుక్కుంటామేమోనని అధికారులు భయపడి వివరాలు ఇవ్వకుండా, కాలయాపన చేస్తున్నారు. సోమిరెడ్డితో పాటు, బిల్లులు చేస్తున్న ఇరిగేషన్ ఇంజనీర్లు, ఆఫీసులో పనిచేసే మేనేజర్లు కుమ్మక్కై, వాటాలు వేసుకొని అందరూ పంచుకుంటున్నారు. కాంట్రాక్టర్ల దగ్గర నుండి ఎవరెవరి నెంబర్లకు లంచాలు ఫోన్ పే ద్వారా పంపించారో, ఆ నెంబర్లు, వివరాలు సేకరించాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే విచారణ జరిపించి, ప్రజల సొమ్ము దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. వరినాట్లు ప్రారంభమవుతున్నా, యూరియా రైతులకు అందుబాటులో లేకపోవడంతో, రైతులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. మాకు అధికారం లేకపోయినా, సర్వేపల్లి నియోజకవర్గంలోని రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించేందుకు పోరాడుతాం. జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులను అన్ని విధాలా ఆదుకుంటే, చంద్రబాబు రైతులను అంటరాని వాళ్లుగా చూస్తున్నాడు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం.

# మొగిలి వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకట రమణయ్య




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ మరియు వి ఆర్ విద్యాసంస్థల ప్రత్యేక అధికారి మొగిలి వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేసిన న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ట గాంచిన విఆర్ న్యాయ కళాశాలలో జరిగే నూతన ప్రవేశాలలో విద్యార్థులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా మేనేజ్మెంట్ కోటాలో నీ సీట్లను పారదర్శకంగా భర్తీ చేయాలని కోరారు అదేవిధంగా విఆర్ విద్యాసంస్థలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జెసికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

**- సబ్సిడీపై పెద్దసంఖ్యలో పథకాలు - అవగాహన పెంచుకుని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి - నేలటూరు జెట్టీని పూర్తి చేసే బాధ్యత నాది**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు టౌన్ హాల్‌లో ప్రపంచ మత్స్య దినోత్సవం కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ ఆక్వా అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్. జెడ్.శివప్రసాద్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పోలిశెట్టి తదితరులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి. వైసీపీ హయాంలో నవరత్నాలు తప్ప మిగిలిన అన్ని అంశాలను విస్మరించారు. కీలకమైన శాఖలను, ప్రాజెక్టులను మూలనపడేశారు. మత్స్యకారుల సంక్షేమాన్ని సైతం విస్మరించారు. కేంద్ర ప్రభుత్వ లింకేజీ పథకాలను కూడా మూలన పెట్టేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండింటిపై దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేశారు. వేట విరామ భృతిని గత ప్రభుత్వం రూ.10 వేలు ఇస్తే, కూటమి ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున అందిస్తోంది. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఇచ్చే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మత్స్యకారుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. వలలు, బోట్లు, చేపల రవాణా, విక్రయం, నిల్వ సౌకర్యాలు, చేపల ఉత్పత్తి, హేచరీలు తదితర అంశాల్లో భారీగా సబ్సిడీ అందిస్తున్నాయి. ఆయా కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. రూ1.20 కోట్ల విలువైన పెద్ద బోట్లను 40 శాతం, 60 శాతం సబ్సిడీపై అందిస్తున్నారు. రుణాల మంజూరును సరళతరం చేయడంతో పాటు అర్బన్ ప్రాపర్టీ చూపాలనే అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి మత్స్యకారులకు అండగా నిలుస్తాం. గతంలో మత్స్యకారులు, ఆక్వా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆక్వా విద్యుత్ చార్జీలను యూనిట్ రూ.2కి చంద్రబాబు నాయుడు తగ్గించారు. వైసీపీ హయాంలో యూనిట్ రూ.1.50కి తగ్గిస్తున్నామని చెప్పి జోన్, నాన్ జోన్ పేరుతో రూ.5 నుంచి రూ.6 వరకు వసూలు చేస్తున్నారు. ముత్తుకూరు మండలం నేలటూరులో పిషింగ్ జెట్టీ నిర్మాణం జరుగుతోంది. అదానీ కృష్ణపట్నం పోర్టు రూ.17 కోట్లు ఖర్చు పెట్టి ఒక దశ పనులు పూర్తి చేసింది.

మరో రూ.17 కోట్ల విలువైన పనులకు ఏపీ మారిటైం బోర్డు నిధులు మంజూరు చేయాల్సి వుంది. త్వరలోనే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను జెట్టీ పరిశీలనకు తీసుకురాబోతున్నాం. నేలటూరు జెట్టీని పూర్తి చేసే బాధ్యత మాది. క్లైమేట్ రెసిడెంట్ కోస్టల్ ఫిషర్ మెన్ విలేజ్ పథకం కింద తోటపల్లి గూడూరు మండలం ఈదూరు పట్టపుపాళెంలో రూ.2 కోట్లతో భవనాలు, చేపల ప్రాసెసింగ్ ఏర్పాట్లు కల్పించబోతున్నారు. మత్స్యకారుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం జిల్లా ప్రజాప్రతినిధులందరం సీఎం దగ్గరకు వెళతాం...ఆయనకు వివరించి సమస్యలను పరిష్కరించుకుంటాం.


# 4వ డివిజన్‌లో విజయవంతంగా పూర్తి చేసిన కోటి సంతకాల సేకరణ

**- పూర్తి చేసిన 2 వేల కాపీలను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేసిన డివిజన్ ఇన్‌చార్జ్ సందాని**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 4వ డివిజన్ ఇన్‌చార్జ్ సందాని, కోఆర్డినేటర్ మధురెడ్డి డివిజన్ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సంతకాలు పూర్తి చేసిన 2 వేల కాపీలను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న పలువురు డివిజన్ నేతలను చంద్రశేఖర్ రెడ్డి సత్కరించారు.

# ఓటర్ల జాబితా పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుంది : కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శుక్రవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 నుంచి 2005 మధ్యలో నమోదైన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. ఫారం 7, 8 పై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ప్రధాన లక్ష్యమన్న కలెక్టర్, ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ సహకరిం చాలని కోరారు.

అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. త్వరలోనే రాజ కీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహి స్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, బిజెపి - శ్రీనివాస్, వై ఎస్ ఆర్ సి పి - వెంకట శేషయ్య, బీఎస్పీ - శ్రీరామ్, కాంగ్రెస్ - బాలసుధాకర్, తదితరులు హాజరయ్యారు.

# చెట్లు నాటండి - పచ్చదనాన్ని పరిరక్షించండి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తన జన్మదినం సందర్భంగా టిడిపి కార్యకర్తలు మరియు అభిమానులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పచ్చదనానికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి. తన జన్మదినం సందర్భంగా ఎలాంటి హడావుడి కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించకుండా ప్రకృతి పరిరక్షణకు తోడ్పడాలని కొవూరు ఎమ్మెల్యే శ్రీమతి ప్రశాంతి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నా జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేయటం ర్యాలీ చేయడం, ఫ్లెక్సీలు కట్టడం, వంటి కార్యక్రమాలు చేయవద్దని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మనవి చేశారు. దయచేసి ప్రతీ ఒక్కరూ ఒక్కో మొక్క నాటండి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి. మీరు నాటిన ప్రతి మొక్కే నాకు మీరు అందించే అత్యంత విలువైన బహుమతి. ప్రకృతి సంరక్షణలో మనందరం భాగస్వాములు కావాలి. కోవూరు నియోజకవర్గానికి పచ్చదనంతో నిండిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దాం. ప్రజా సేవతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటు కొనసాగుతుందని, పచ్చదనం పెంపొందించడమే నిజమైన వేడుక అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.



# మహిళా మహిళల సాధికారత దిశగా కూటమి ప్రభుత్వ పాలన

**- లైంగిక వేధింపులు, హింసకు వ్యతిరేకంగా మహిళలకు రక్షణ - మహిళలపై సామాజిక మాధ్యమాల్లో తప్పుగా పోస్టులు చేస్తున్న వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు - ఉచిత బస్సులో వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా ఒక సీటు కేటాయింపు**

**- పాఠశాలలు, కళాశాలల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి చేయాలి**

**- వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలపై పర్యవేక్షణ - మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాసనసభ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మహిళలకు స్వయం ఉపాధి కల్పన మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రతేక ప్రోత్సాహకాలు. అందచేసి మహిళల సాధికారతకు కృషి చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట రాజధాని అమరావతిలోని శాసనసభ కమిటి హాలులో నిర్వహించిన సమావేశంలో ఆమె మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాసనసభ కమిటీ సభ్యురాలి హెూదాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, కార్యాచరణ గురించి వివరించారు. అనంతరం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాసనసభ కమిటీ చైర్మన్, పాణ్యం నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి అధ్యక్షతన ఉచిత బస్సులో వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా ఒక సీటు కేటాయింపు, ప్రతి పాఠశాల, కాలేజీల్లో మహిళల కోసం డిస్పెన్సరీలు మహిళల స్వయం ఉపాధి తదితర అంశాలపై చర్చించారు. సోషల్ మీడియాలో మహిళలపై తప్పుగా పోస్టులు చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులు నమోదు చేయాలని, వారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని తీర్మానించారు. మహిళలు, పిల్లల భద్రత కోసం రౌండ్ ద క్లాక్ కమాండ్ సెంటర్లు మరియు ఉమెన్ ట్రాఫికింగ్ పై యాంటీ ట్రాఫికింగ్ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి చేయాలని,ల రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, దేవాలయాలు వంటి ప్రదేశాల్లో వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాల ఏర్పాటు. ప్రైవేట్ వృద్ధాశ్రమా అనాథాశ్రమాలపై పర్యవేక్షణ చేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

ఈ సమావేశంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో పాటు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాసనసభ కమిటీ నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యురాలు గల్లా మాధవి, ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ ప్రసాద్, మధుసూదన్, కల్పలత తదితరులు పాల్గొన్నారు.

# 51వ డివిజన్‌లో విజయవంతంగా పూర్తి చేసిన కోటి సంతకాల సేకరణ

**- పూర్తి చేసిన 2 వేల కాపీలను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేసిన డివిజన్ ఇన్‌చార్జ్ సందీప్**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 51వ డివిజన్ ఇన్‌చార్జ్ సందీప్ కోఆర్డినేటర్ బాలప్రసాద్ డివిజన్ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సంతకాలు పూర్తి చేసిన 2 వేల కాపీలను పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమాన్ని డివిజన్‌లో దిగ్విజయంగా నిర్వహిస్తామని తెలిపారు.

# ఆత్మకూరు పట్టణ ప్రజలకు సురక్షిత త్రాగునీరు : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**సంగం, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు పట్టణ ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు పట్టణ ప్రజలకు సురక్షిత త్రాగునీటి సరఫరా పై ఆర్ డబ్ల్యూ ఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, జెడ్పి శాఖల అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే పథకాలపై ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం ద్వారా అనుమతులకు కృషి చేస్తామన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తేనే ఫలితాలు ఉంటాయన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే ముందస్తు కార్యక్రమాలు చేపడితే త్రాగునీటి ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ సూపర్డెంట్ ఇంజనీర్ విజయ భాస్కర్, జడ్పీ ఇన్చార్జి సీఈవో శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పుట్టపర్తికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్.. ఘనస్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

**శ్రీసత్యసాయి జిల్లా, (రాజధాని వార్తలు):** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తిలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. శనివారం ఉదయం వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తాజాగా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, అధికారులు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పూర్ణచంద్ర ఆడిటోరియం వద్దకు చేరుకున్నారు.

శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను తిలకిస్తున్నారు. కాగా, మరికాసేపట్లో సత్యసాయి బాబా మహా సమాధిని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకోనున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**డక్కిలి, (రాజధాని వార్తలు):** వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు వెంకటగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గానుగ వెంకటబాబు (అభిరామ్) ఆధ్వర్యంలో డక్కిలి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి దళితులపై దౌర్జన్యాలు, దాడులు, అక్రమాలు జరుగుతున్నాయని, అన్యాయం జరుగుతుందని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు నమోదు చేసి రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతున్నాయని ఇలాంటి దుర్మార్గ నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని, ఇలాంటి పాలనకు సరైన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన తెలియజేశారు.అదేవిధంగా ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పాలన అట్టుడికి పోతుందని, ప్రజలకు స్వచ్ఛంద సేవ చేయాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన నవరత్నాలు సంక్షేమాలు నాడు కనుమరుగైపోయాయని, అదేవిధంగా విద్యకు సంబంధించి ప్రతి పేద కుటుంబం నుండి వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసుకునే మార్గంలో భాగంగా మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, నంద్యాల, పాడేరు పులివెందుల, ఆదోని, మార్కాపుర్, మదనపల్లి, విజయనగరం, పాలకొల్లు, అమలాపురం, బాపట్ల, నర్సిపట్నం, పిడుగురాళ్ల, పెనుగొండ, పార్వతిపురం ఇలా మొత్తం 835.2 ఎకరాలతో 17 మెడికల్ కాలేజీలు నిర్మించిన ఏకైక ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని, ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన ఆలోచనని ఈ కాలేజీలు ప్రజానీధులతో పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనార్థమని జిల్లా వారీగా వైద్య విద్య మరియు వైద్య సేవలు అందించేందుకు స్థాపించబడ్డాయని, ప్రజానీధులతో నిర్మించిన భవనాలు ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని, ప్రజానిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేస్తే బడుగు బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. అనంతరం మెడికల్ కాలేజ్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ సంతకాలు ప్రోగ్రాం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో డక్కిలి మండల నాయకులు వెంకటగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గానుగ అభిరామ్,మురళి రెడ్డి,వెంకటగిరి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ గౌడ్,మండల వైస్ ప్రెసిడెంట్ పొట్టేళ్ల రమణ, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి పారి పెంచలయ్య,మధురెడ్డి, బాలకృష్ణ నాయుడు,గుండువోలు మధు,దందోలు బాబు,శేషం ప్రసన్న కుమార్, ప్రసాద్, పాముల కృష్ణయ్య,పూదిలి రమణయ్య,డక్కిలి మండలం సోషల్ మీడియా కన్వీనర్ పామూరు అనిల్, ఎన్ బి ప్రసాద్, నావూరు భాస్కర్, కొమ్మల మురళి, నావూరు రమణయ్య,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించండి

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు - నెల్లూరులో సర్వసభ్య సమావేశం నిర్వహణ - పలు అంశాలపై తీర్మానాలు చేసిన సంఘం నేతలు**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు సంభందించి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇ.లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరు టౌన్ హాల్లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఇ.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ట్రెజరర్ డి.మురళీమోహన్ రావు, కార్యదర్శి ఎన్.నళిని రావు, సంయుక్త కార్యదర్శి ఎ.వెంకయ్య, ఉపాధ్యక్షులు ఎన్.శ్రీలక్ష్మితో పాటూ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం వివిధ అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ మీడియాతో మాట్లాడుతూ మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ బిల్లులు ఏడాది నుండి ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. దాని వల్ల విశ్రాంత ఉద్యోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి పెండింగ్ రీ ఎంబర్స్‌మెంట్ మెడికల్ బిల్లులలను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా మెడికల్ రీ ఎంబర్స్ మెంట్ సౌకర్యం కల్పించాలని, 12వ పి.ఆర్.సి వెంటనే ప్రకటించి, 40 శాతం మధ్యంతర బృతి ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. సమావేశం అనంతరం స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 140 మందికి పరీక్షలు నిర్వహించగా, 20 మందికి ఐఓఎల్ ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు.

# కారుణ్య నియామకం ద్వారా ముగ్గురికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఉత్తర్వులను అందించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గురువారం కలెక్టర్ వారి చాంబర్‌లో ముగ్గురు మహిళలకు నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందించారు. కే సంధ్య అను మహిళను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గ్రేడ్-2గా, కే సునీలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, జి వనితకు ఆఫీస్ సబార్డినేట్, ఆర్జెడి ఇంటర్మీడియట్ విద్య శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో తుమ్మా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రమాదంలో ప్రజాస్వామ్య శ్వాసకోశాలు

మీరు ఆ ప్రసంగాన్ని వింటే ఆ మాటలు బాల్‌గంగాధర్ తిలక్‌వో, జవహర్‌లాల్ నెహ్రూవో, జయప్రకాశ్ నారాయణ్‌వో లేదా నెల్సన్ మండేలావో అయి వుండొచ్చని భావిస్తారు. అయితే మీరు పొరపడ్డారు. ఆ వక్త సాక్షాత్తు గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆ ప్రసంగం విలేఖర్లకు వీనుల విందుగా ఉంటుందేమో?! గత పదకొండు సంవత్సరాలుగా విలేఖర్ల సమావేశంలో పాల్గొనేలా ప్రధానమంత్రిని అంగీకరింప చేసేందుకు వారు చేయని ప్రయత్నం లేదు కదా. విఫల మనోరథులు అయిన పాత్రికేయులు ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెలువరించిన ఆ ప్రసంగాన్ని విని సహజంగానే ఆనందభరితులయివుంటారు. ప్రత్యక్ష ప్రసారమయ్యే పత్రికా గోష్ఠిలో విలేఖర్లు అడిగే ప్రశ్నలకు సమాధానమివ్వకూడదన్న తన దృఢ సంకల్పాన్ని ప్రధానమంత్రి ఎట్టకేలకు సడలించుకున్నారేమోనన్న ఆశాభావం సైతం వారి మనస్సుల్లో తటిల్లమని ఉంటుంది. తాము ఇక నిరంతరం జాగ్రత్తగా ఉండవలసిన అవసరం లేదని, తమ అభిప్రాయాలను 'ఒక వైపు' లేదా 'మరో వైపు' అనే పదబంధాలతో వివరిస్తూ సమతుల్య సంపాదకీయాలు రాయవచ్చనే భరోసాను సంపాదకీయ రచయితలకు ప్రధానమంత్రి ప్రసంగం కలిగిస్తున్నది. ఆయన మాటలు వ్యంగ్య చిత్రకారులకు కూడా ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి. 'ఎవరినీ వదలవద్దు, ప్రధానమంత్రిని సైతం విడిచి పెట్టవద్దు' అన్న వివేకవంతమైన మాటలను గుర్తు చేసుకుంటూ కార్టూనిస్టులు తమ పెన్సిళ్లకు పదునుపెడతారు. అవి జాలువార్చిన గీతలు, వ్యాఖ్యలు ప్రజలు తమ పాలకుల అవివేకానికి, అధికార ఔద్ధత్యానికి పగలబడి నవ్వుకునేలా చేస్తాయి. 'పాఠక మహాశయా, నన్ను క్షమించు నేను ఏమి చేస్తున్నానో నాకు తెలుసు' అన్న ప్రార్థనతో సమాజ యథార్థాలను ఎత్తిచూపిన వార్తలు, వార్తా వ్యాఖ్యలు అనేకాన్ని చెత్తబుట్ట పాలు జేసిన ఎడిటర్లకు ఆ మాటలు తమ అసలు విధ్యుక్త ధర్మ నిర్వహణకు ప్రోత్సాహకరమైన పిలుపు అవుతాయి. నరేంద్ర మోదీ మాటలు నిజంగా చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి, సందేహం లేదు. రామ్‌నాథ్ గోయెంకా (1904-1991) ఔదలదాల్చిన ఆదర్శం సాహసోపేత పాత్రికేయం. ఆ ఆదర్శమే ఆయన నెలకొల్పిన వార్తపత్రికకు మార్గదర్శక ధర్మసూత్రమయింది. ప్రతి రోజూ ఆ పత్రిక మాస్ట్ హెడ్‌లో భాగంగా ఉంటోంది. రామ్‌నాథ్ గోయెంకాను కొనియాడుతూ ప్రధాన మంత్రి ఇలా ఉద్ఘాటించారు: 'రామ్‌నాథ్ గోయెంకా బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢవైఖరితో వ్యవహరించారు. బ్రిటిష్ వారి ఆదేశాలను పాటించడం కంటే తన పత్రికను మూసివేసేందుకే ప్రాధాన్యమిస్తానని ఆయన ఒక సంపాదకీయంలో స్పష్టం చేశారు. అదే విధంగా, మన దేశాన్ని ఎమర్జెన్సీ రూపంలో దేశాన్ని బానిసత్వ అంధకారంలోకి నెట్టివేసినప్పుడు కూడా రామ్‌నాథ్ గోయెంకా నాటి పాలకులపై రాజీలేని పోరాటం చేశారు. ఎమర్జెన్సీ విధించి యాభై సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ఏడాది జూన్‌లో దేశ ప్రజలు అందరూ ఆ చీకటి రోజులు గుర్తు చేసుకున్నారు'. బాగా చెప్పారు. అయితే నేటి పత్రికా రంగంలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఏమిటి? భారతదేశ ప్రముఖ వార్తా పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రభవించినవే. ఆ మహోన్నత పోరాట లక్ష్యాలు, ఆదర్శాలతో స్ఫూర్తి పొందినవే. పత్రికారంగం పరిస్థితులకు అద్దం పట్టే గోది మీడియా (ప్రభుత్వ పక్షపాతంతో వ్యవహరించే పత్రికలు, ఛానెల్స్) అనే పదాన్ని సృష్టించవలసిన అవసరం 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశం కల్పిస్తుందని నాటి త్యాగధనుల తరం ఊహించి ఉండదు. అసంఖ్యాక పాఠకులు, వీక్షకులు చదవడానికి, చూడడానికి తిరస్కరిస్తున్నప్పటికీ అనేక వార్తా పత్రికలు, టీవీ ఛానెల్స్ ప్రభుత్వ అండదండల పుణ్యమా అని ఇంకా పచ్చగా వర్ధిల్లుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: 'రామ్‌నాథ్ గోయెంకా సదా సత్యం పక్షాన నిలబడ్డారు. తనను వ్యతిరేకిస్తున్నవారు ఎంత శక్తిమంతులు అయినప్పటికీ తన విధ్యుక్త ధర్మ నిర్వహణకే ఆయన అధిక ప్రాధాన్యమిచ్చారు'. పత్రికా వార్తలు ఒకప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి దోహదం చేసేవిగా ఉండేవి. ఇప్పుడు భిన్నమైన వార్తలు పత్రికల గురించి వినవస్తున్నాయి. ఉదాహరణకు ఒక ఎడిటర్ గురించి వినవచ్చిన వార్తను చూడండి: తాను పనిచేస్తున్న పత్రిక యాజమాన్యంతో ఆయన కుదుర్చుకున్న కాంట్రాక్టు ముగిసేందుకు ఇంకా చాలా కాలం ఉంది. అయితే ఒక రోజున ఉన్న పాటుగా ఆయనకు మిగతా కాంట్రాక్టు కాలపు వేతన భత్యాల మొత్తానికి సంబంధించిన చెక్ అందింది. అదే రోజు సాయంత్రానికి బాధ్యతలను కొత్త ఎడిటర్‌కు అప్పగించి ఇంటికి వెళ్లిపోవాలని యాజమాన్యం నుంచి ఆదేశమూ జారీ అయింది. ఒక టీవీ యాంకర్‌కు విశేష వీక్షకాదరణ ఉన్నది. ఆయన పనిచేస్తున్న టీవీ ఛానెల్ యాజమాన్యం మారింది, ఆ యాంకర్‌ను ఆ సంస్థ నుంచి పంపించివేశారు. ఈ ఉదంతాన్ని అర్ధరాత్రి తిరుగుబాటుగా మీడియా వర్గాలలో చెప్పుకున్నారు. ఇంకా ఎంతోమంది ప్రముఖ పాత్రికేయులకు అంతకంటే దిగ్భ్రాంతికరమైన అనుభవాలు ఎదురయ్యాయి. గత పది సంవత్సరాలలో ప్రఖ్యాత పాత్రికేయులు ఎందరో తమ ఉద్యోగాన్ని కోల్పోయారు. ఇప్పటికీ వారిలో చాలామంది ఉద్యోగాన్వేషణలోనే ఉన్నారు! కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన ఒక సమావేశం గురించి యశ్వంత్ సిన్హా ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ప్రెస్ క్లబ్ ఆహ్వానంపై సిన్హా అక్కడకు వెళ్లి ఒక ప్రసంగాన్ని వెలువరించారు. ప్రసంగం అనంతరం పాత్రికేయులతో ఆయన పిచ్చాపాటీ చేశారు. ఆ సందర్భంగా ఆయన తాను అప్పుడప్పుడు చేస్తున్న ప్రకటనల గురించి ఎలాంటి వార్తలు రావడం లేదని మృదువుగా మందలించారు. ఆయన మాటతో ప్రతి ఒక్కరూ మౌనం వహించారు.

## వెంకటగిరిలో ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన

### - ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోండి - అధికారులకు ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశాలు





**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అధికారులు తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచే భారీగా ప్రజలు అర్జీలుతో హాజరయ్యడంతో మండల పరిషత్ కార్యాలయం జనంతో నిండిపోయింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రజల మధ్య కూర్చుని ఒక్కొక్కరి సమస్యను శ్రద్ధగా విన్నారు. భూ వివాదాలు, పెన్షన్లు, రహదారులు, విద్యుత్ సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను పెద్దఎత్తున ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత శాఖల అధికారులను పిలిపించి సమస్యలపై అక్కడికక్కడే సూచనలు జారీ చేశారు. ప్రతి పిర్యాదును నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించి వివరాలను నివేదించాలని అధికారులకు ఆదేశించారు. పరిష్కారంకు నోచుకోని సమస్యలను ఎందుకు పరిష్కరించలేక పోతున్నామో బాధితులకు వివరించాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని చెప్పారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వస్తుంది. అధికారులు కేవలం గదుల్లో కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి వినతిని పరిష్కారం అయ్యే వరకు నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను" అని స్పష్టంగా హెచ్చరిస్తూ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమములో మండల ఎంపీపీ, ఏయంసి చైర్మన్, మండల రెవెన్యూ అదికారి, మండల ప్రజా పరిషత్ డివిజన్ అదికారి, అన్ని శాఖల అధికారులు, పిఏసిఎస్ అధ్యక్షులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్





**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఇటీవల తుఫాన్ కారణంగా రాయల్ చెరువుకు గండి పడి కే వి బి పురం మండలంలోని కలతూర్ గ్రామాన్ని వరద నీరుతో ముంచెత్తిన విషయం అందరికీ తెలిసి నదే. మానవసేవే మాధవసేవ అంటూ నా వద్ద లేకపోయినా శ్రీకాళహస్తిలో భిక్షాటన చేసి నా వంతు సహాయంగా కలతూర్ గ్రామ ప్రజలకు చీరలు, స్కూల్ బ్యాగులు, అరటి పండ్లు, నైటీలు, చుడిదార్లు, చిన్నపిల్లలకు బట్టలు, బిస్కెట్లు, పంపిణీ చేయుటకు సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు. నేను అడిగిన వెంటనే నామీద నమ్మకం ఉంచి దానం చేసిన ప్రతి దాతకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీస మానవత దృక్పథమని తెలియజేశారు. ఈనాటికీ కలతూరు గ్రామ ప్రజలు, దాతలు ఇచ్చే విరాళాల మీద ఆధారపడి జీవిస్తున్నారు. సర్వం కోల్పోయిన కలతూర్ గ్రామ ప్రజలను ఆదుకోవడం మనందరి బాధ్యత. అందులోని భాగంగా ఈరోజు దినం 100 కుటుంబాలకు పైగా కలతూరు గ్రామ ప్రజలకు బియ్యం, కందిపప్పు, వంట నూనె, మిరప్పొడి, పసుపు పొడి, ఎండు మిరపకాయలు, వంటి సోపు, బట్టల సోపు, టూత్ పేస్టు, సర్ఫ్ ఎక్సెల్ పౌడర్, కొబ్బరి నూనె, క్లినిక్ ప్లస్ షాంపు, పిల్లలకు బిస్కెట్స్. పంపిణీ చేయడం జరిగింది. మా ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీకాళహస్తి ప్రజలకు ,మరియు జై భీమ్ ఆర్మీ కుటుంబ సభ్యులకు, స్టూడెంట్స్ కి,మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ లీగల్ అడ్వైజర్ పులి. పుష్పలత, స్టూడెంట్స్ మల్లేశ్వ రయ్య, హరి, శివ, జై భీమ్ ఆర్మీ కుటుంబ సభ్యులు పులి ధనంజయ, పులి నాగరాజు, అమ్ములు, జూనియర్ అడ్వకేట్ గణేష్, మహిళా నాయకురాలు మల్లికమ్మ, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆగినా... సీపీఆర్‌తో ప్రాణం పదిలం

### - విద్యార్థులు సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలి : డా ఆర్.వి.కుమార్ పిలుపు








**తిరుపతి, (రాజధాని వార్తలు):** అత్యవసర సమయాల్లో గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు సిపిఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, విద్యార్థులు దీనిపై అవగాహన పెంచు కొని ఎదుటివారి ప్రాణాలను రక్షించాలని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి ఆర్.వి.కుమార్ తెలిపారు. శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడిసిన్ విభాగం మరియు ఇండి యన్ సొసైటి ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ క్యాంపస్ స్కూల్లో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మెడి కల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్. అల్లాడి మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి నైపుణ్యాలను పెంచుకుని బాధ్యత గల పౌరులుగా సమా జానికి ఉపయోగపడాలన్నారు. ఆపదలో ఉన్న వారిని మనకు తెలిసిన పరిజ్ఞానం ద్వారా కాపాడగలిగితే అంతకంటే గొప్ప విషయం ఉండదన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ సొసైటి ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ప్రతినిధులను అభినందించారు. స్విమ్స్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్. హరికృష్ణ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలి, ప్రమాదం లేకుండా పరిసరాలను ఎలా మార్చుకోవాలి, వైద్య సహాయం కోసం అంబులెన్సుకు ఫోన్ చేయడం, సమీపంలో ఉన్న ఇతర వ్యక్తుల సహాయం తీసుకోవడం, సిపిఆర్ ఎలా చేయాలి అనే అంశాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్ర మంలో అనస్థీషియా విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ అలోక్ సమంత రే, ఎస్వీయూ క్యాంపస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షాకిన, డాక్టర్.సాయితేజ, డాక్టర్ మనోజ్ రాజు.పి, డాక్టర్. శ్రీనివాస్ సూరి శెట్టి, డాక్టర్ .శ్రీకాంత్ , డాక్టర్ .సునీల్ మరియు ఎస్.వి.యు క్యాంపస్ స్కూల్ సిబ్బంది, స్విమ్స్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## శివాజీ సెంటర్లో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం



**సంగం, (రాజధాని వార్తలు):** కనీవినీ ఎరుగని రీతిలో సంగం శివాజీ సెంటర్‌లో అయ్యప్ప స్వామి పడి పూజా మహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణలతో శివాజీ సెంటర్ మార్మోగినది. విద్యుత్ కాంతులు, పుష్పాల అలంకరణతో శోభాయమానంగా మారిన శివాజీ సెంటర్, స్వామివారి ఉత్సవమూర్తికి కనుల పండువగా పల్లకీ సేవ, పడిపూజ సందర్భంగా ప్రత్యేక భజన, కీర్తనల కార్యక్రమాలు, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి 18 మెట్లను వెలిగించిన అయ్యప్పలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

### - ఆదర్శవంతంగా పంచాయతీలను తీర్చిదిద్దాలి : ఎంపీడీఓ కె.సురేష్ బాబు




**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నాయుడుపేట ఎంపీడీవో కె.సురేష్ బాబు అన్నారు. శుక్రవారం నాయుడుపేట మండలంలోని మేనకూరు పంచాయతీలో నిర్వహించిన స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, థీమ్–5, క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు సమన్వయంగా పనిచేసి మండలంలోని గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామపంచాయతీలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రణాళికబద్ధం గా పని చేయాలన్నారు. ఏఎన్ఎంలు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. గ్రామపంచాయతీలో పారిశుధ్యం మెరుగుపరిచి, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిప్యూటీ ఎండిఓ భువనేశ్వర్ శర్మ, కార్యదర్శులు ఎం.గోపాల్, కె గోవిందయ్య, మేనకూరు సర్పంచ్ కె సురేష్, ఉపసర్పంచ్ ఏ. సురేష్, పలువురు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఏ సాగరం జెడ్పి హైస్కూల్ విద్యార్థులకు సంవిధాన్ దివస్ పోటీలు



**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట పట్టణంలోని ఎల్.ఎ.సాగరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మీనాకుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోడిపిల్ల చెంచు కుమార్, రామ్మోహన్, డా.సుబ్రహ్మణ్యం, జి సుబ్రహ్మణ్యం, బి సుభాష్, చంద్ర, గడదాసు వెంకటేశ్వర్లు కందనూరు రాఘవేంద్ర, అమృతవల్లి, శ్రావణి, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారెడ్డిపాళెం గ్రామంలో వెటర్నరీ క్యాంపు

### - టిడిపి సీనియర్ నాయకులు మెట్టు విజయ కృష్ణారెడ్డి



**సంగం, (రాజధాని వార్తలు):** మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో వెటర్నరీ క్యాంపు వలన విశేష స్పందన లభించిందని టిడిపి సీనియర్ నాయకులు మెట్టు విజయ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. రమేష్ నాయక్, జెడి డాక్టర్. మల్లారెడ్డి, డిడి, డాక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లురెడ్డి, ఏడి డాక్టర్,చంద్రశేఖరెడ్డి, ఏడి డాక్టర్ జైపాల్ రెడ్డి, విఏఎస్ డా. బాలకోటేశ్వరరావు, వి ఏ ఎస్ డాక్టర్ మహేష్, రామకృష్ణ రెడ్డి వి ఎల్ ఓ, నవాజ్ JVO, AHAS శ్రావణ్, రసూల్, మేరీ, పెంచలరావు, సనావుల్ల, దీప్తి, పద్మావతి.తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు సొసైటీ బ్యాంకు చైర్మన్ బండ హరి కిషోర్ రెడ్డి, మావీళ్ల చంద్ర గ్రామం అధ్యక్షులు, చింతల నానీతేజ సంగం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, చవల రమేష్ యాదవ్ మండల రైతు ప్రధాన కార్యదర్శి, రొండ్ల రాజేష్ టిఎన్‌టియుసి మండల ఉపాధ్యక్షులు, బైనబోయిన. సతీష్ యాదవ్ అన్నారెడ్డిపాళెం కోశాధికారి, కనిసిరి రవేంద్ర, దేగ నిరంజన్ జనసేన నాయకులు అన్నారెడ్డిపాళెం, జడ్పీ స్కూల్ చైర్మన్ భీమాతటి వినయ్ బాబు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిసెంబర్లో అక్కడ ముగింపు..ఇక్కడ ఆరంభం!



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం ప్రారంభమైన సంగతి తెలిసిందే. కానీ ఇంత వరకూ రెగ్యులర్ షూటింగ్ మొదలు కాలేదు. గురూజీ సిద్దంగా ఉన్నా వెంకటేష్ మాత్రం బిజీగా ఉండటంతో వీలు పడలేదు. చిరంజీవి హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మన శంకరవరప్రసాద్ గారులో కూడా వెంకీ కీలక పాత్ర పోషించడంతో గురూజీ వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెల రోజులుగా వెంకీ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నాడు. చిరు-వెంకీ మధ్య కాంబినేషన్ సన్నివేశాలతో పాటు ఇద్దరు కలిసి ఓ పాటకు కూడా చేయబోతున్నారు. దీంతో వెంకీ పాత్ర ప్రాధాన్యత అర్దమవుతుంది. తాజాగా వెంకీ రోల్ ముగింపు దశకు చేరుకున్ను తెలిసింది. డిసెంబర్ తొలి వారానికల్లా వెంకీపై షూటింగ్ మొత్తం పూర్తి చేయనున్నారు. అనంతరం రెండవ వారం నుంచి త్రివిక్రమ్ సినిమా షూటింగ్‌లో వెంకీ జాయిన్ అవుతారు. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి తొలి షెడ్యూల్ డిసెంబర్ అంతా జరుగుతుందని సమాచారం. అనంతరం గురూజీ టీమ్ సంక్రాంతి సెలవులు ప్రకటించనుంది. అంటే డిసెంబర్ నుంచి సంక్రాంతి మూడు రోజుల పండుగ పూర్తయ్యే వరకూ కొత్త షెడ్యూల్ మొదలవ్వదు. ఈ సినిమా విషయంలో వెంకీ-త్రివిక్రమ్ నుంచి కొత్త అంశాలేమి ఉండవు. ఇద్దరికి కలిసొచ్చిన పాయింట్‌తోనే సినిమా చేస్తున్నారు. వినోదం, భావోద్వేగం ఆధారంగా సాగే కుటుంబ కథా చిత్రంగా తెలుస్తోంది. వెంకటేష్ మార్క్ కామెడీ టైమింగ్..గురూజీ మార్క్ పంచ్‌లతో ఆద్యంతం వినోద భరితంగా కథ సాగనుంది. గతంలో ఇద్దరు కలిసి సినిమాలు చేయకపోయినా? వెంకేటష్ హీరోగా నటించిన సినిమాలకు గురూజీ రైటర్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. ఇందులో వెంకటేష్‌కు జోడీగా కన్నడ నటి శ్రీనిది శెట్టి ఎంపికైంది. వెంకీ-శ్రీనిధి మధ్య వయసు వ్యతసం భారీగా ఉన్నా? ఈ కాంబినేషన్ విషయంలో పెద్దగా నెగిటివిటీ స్ప్రెడ్ అవ్వలేదు. వెంకీ వయసు 64 కాగా..శ్రీనిధికి శెట్టికి 33 ఏళ్లు నిండాయి. 30 ఏళ్లు దాటాయి? అంటే దాన్ని పెద్దగా వ్యత్యాసంగా హైలైట్ అవ్వదు. 300 కోట్ల వసూళ్లను మించి: మూడు పదులు దాటిన నటి జాబితాలో శ్రీనిధి పడిపోతుంది. దీంతో నెగిటివిటికి అవకాశం ఉండదు. ఈ విషయంలో గురూజీ తెవిలిగా వ్యవహరించి 30 దాటిన భామను ఎంపిక చేయడం విశేషం. శ్రీనిధి ఇప్పటికే కేజీఎఫ్‌తో టాలీవుడ్‌ని పలకరించింది. అటుపై నాని హీరోగా నటించిన హిట్ ది థర్డ్ కేస్‌లోనూ భాగమైంది. ఈ రెండు సినిమాలు మంచి విజయం సాధించిన చిత్రాలే. థర్డ్ వెంచర్ వెంకీ సినిమాపై కూడా అంచనాలు భారీగానే ఉన్నాయి. వెంకటేష్ సంక్రాంతి వస్తున్నాంతో 300 కోట్ల క్లబ్‌లోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో గురూజీ విజయం అంతకు మించి ఉండాలనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# ‘ఎకో’ సోషల్ మీడియా సౌండ్ బాగుందిగా..?




మలయాళంలో రిలీజైన ప్రతి సినిమాపై సినీ ప్రియుల స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. భాషతో సంబంధం లేకుండా మలయాళ సినిమాలను మెజారిటీ సినీ లవర్స్ ఇష్టపడతారు. అందుకే ఆ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. మలయాళంలో ఒక సినిమా బాగుంది అంటే సోషల్ మీడియాలో ఆ మూవీపై స్పెషల్ డిస్కషన్ జరుగుతుంది. లేటెస్ట్‌గా ఎకో అనే సినిమా గురించి సోషల్ మీడియాలో సౌండ్ వినపడుతుంది. దింజిథ్ అయ్యథాన్ డైరెక్ట్ చేసిన ఎకో సినిమాలో సందీప్ ప్రదీప్, వినీత్, బిను పప్పు, బైనా నటించారు. మిస్టరీ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా నిన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా చూసిన ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతున్నారు. ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చిన సినిమా ఇదంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాతో పాటే పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విలాయత్ బుద్ధ రిలీజైంది. సినిమాలో అతనొక స్మగ్లర్‌గా నటించాడు. ఐతే ఈ సినిమా ట్రైలర్ చూసి చాలామంది పుష్పతో పోలుస్తూ కామెంట్ చేశారు. ఇక నిన్న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేదు. ఐతే పోటీగా రిలీజైన ఎకో మాత్రం అంతటా పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. పృథ్వీరాజ్ సినిమాతో పోటీ పడి మరీ ఆయన మీద విజయం సాధించారు ఎకో మూవీ టీం. ఐతే కొన్నిసార్లు చిన్న సినిమాలు కూడా స్టార్ సినిమాల మీద సత్తా చాటుతుంటాయి. పృథ్వీరాజ్ చేసిన విలాయత్ బుద్ధా ప్రయత్నం మిస్ ఫైర్ అయినట్టే అని తెలుస్తుంది. మలయాళంతో పాటు తెలుగులో కూడా క్రేజీ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పటికే ప్రభాస్ సలార్‌లో వరద రాజ మన్నార్ రోల్‌లో మెప్పించిన ఆయన నెక్స్ట్ సూపర్ స్టార్ మహేష్ వారణాసిలో కుంభ రోల్‌లో అదరగొట్టబోతున్నారు. ఎకో డైరెక్టర్ దింజిత్ అయ్యథాన్ తన ఫస్ట్ సినిమా అమ్మినిప్పిల్లాతో ఇంప్రెస్ చేశాడు. 2019లో ఫస్ట్ సినిమా చేసిన ఈ డైరెక్టర్ లాస్ట్ ఇయర్ కిష్కింద కాండంతో సూపర్ హిట్ అందుకున్నాడు. థ్రిల్లర్ సినిమాలతో అతని స్ట్రెంత్ చూపిస్తున్న దింజిథ్ లేటెస్ట్‌గా ఎకో సినిమాతో కూడా తన మార్క్ చూపించాడు. ముఖ్యంగా పృథ్వీరాజ్ సినిమాతో రిలీజ్ చేసి యునానిమస్ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం అంటే ప్రశంసించాల్సిన విషయమే.

# అల్లు అర్జున్ ఫ్యాన్స్‌ని సాటిస్ఫై చేయాలంటే..?



పుష్ప తర్వాత అల్లు అర్జున్ చేసే సినిమాపై పాన్ ఇండియా లెవెల్లో భారీ హైప్ ఏర్పడింది. అందులోనూ అట్లీలాంటి స్టార్ డైరెక్టర్ ఈ సినిమా చేయడం మరింత హైప్ ఇచ్చింది. అల్లు అర్జున్, అట్లీ ఈ కాంబోలో రాబోతున్న ఈ మూవీపై ఎక్స్‌పెక్టేషన్స్ అయితే ఒక రేంజ్‌లో ఉన్నాయి. ఐతే ఈ సినిమాలో కాస్టింగ్, ప్రొడక్షన్ విషయంలో భారీ స్థాయిలో ప్లాన్ చేశాడు డైరెక్టర్ అట్లీ. ఐతే మ్యూజిక్ డైరెక్షన్ విషయంలో మాత్రం ఒక యంగ్ సెన్సేషన్‌కి ఛాన్స్ ఇచ్చాడు. అల్లు అర్జున్ సినిమాకు కోలీవుడ్ యువ సంగీత కెరటం సాయి అభ్యంకర్ మ్యూజిక్ ఇస్తున్నాడు. అంతకుముందు మలయాళంలో ఒక సినిమాకు మ్యూజిక్ ఇచ్చిన సాయి అభ్యంకర్ రీసెంట్‌గా డ్యూడ్ సినిమాకు సంగీతం అందించాడు. ఐతే ప్రైవేట్ ఆల్బంస్‌తో సూపర్ పాపులర్ అయిన సాయి అభ్యంకర్ డ్యూడ్‌తో జస్ట్ ఓకే అనిపించాడు. నెక్స్ట్ తమిళ్‌లో కరుప్పు, బెంజ్, మార్షల్ సినిమాలకు మ్యూజిక్ ఇస్తున్నాడు సాయి అభ్యంకర్. వీటితో పాటు అల్లు అర్జున్, అట్లీ సినిమా కూడా ఉంది. అల్లు అర్జున్ సినిమా అంటే స్టోరీ, స్క్రీన్ ప్లే, యాక్షన్ అన్నిటితో పాటు మ్యూజిక్ విషయంలో కూడా ఇంపాక్ట్ ఉండాలి. ఆ విషయంలో సాయి అభ్యంకర్ చాలా ఎఫర్ట్ పెట్టాల్సి ఉంటుంది. ఐతే ఆల్రెడీ అతని టాలెంట్ టెస్ట్ చేసిన తర్వాతే అట్లీ ఈ ఛాన్స్ ఇచ్చాడని తెలుస్తుంది. అల్లు అర్జున్ సినిమాకు సంబంధించి ట్యూన్స్ ఇప్పటికే సాయి రెడీ చేశాడట. సినిమా స్టోరీకి తగినట్టుగానే కొత్తగా ఈ మ్యూజిక్ ఉంటుందని తెలుస్తుంది. సో అల్లు అర్జున్ సినిమాతో సాయి అభ్యంకర్ భారీ క్రేజ్ తెచ్చుకోబోతున్నాడు.

తమిళ్ లో ఇప్పటికే 3 సినిమాలు చేసిన సాయి అభ్యంకర్ అల్లు అర్జున్, అట్లీ కాంబో సినిమాతో పాన్ ఇం డియా అటెంప్ట్ చేస్తున్నాడు. సో ఈ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అసలు స్టామినా ఏంటో బన్నీ సినిమా మ్యూజిక్‌తో చూపించబోతున్నాడు. అల్లు అర్జున్ కూడా సాయి అభ్యంకర్ కి ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్టు తెలుస్తుంది. మరి ఈ క్రేజీ ఛాన్స్‌ని సాయి ఎలా వాడుకుంటాడు అన్నది చూడాలి. సాయి అభ్యంకర్ ఈ సినిమాతో ఇచ్చే మ్యూజిక్ అతని పాన్ ఇండియా కెరీర్‌ని సెట్ చేస్తుంది. మరి ఈ సినిమా మ్యూజిక్ ఎలా ఉంటుంది ఎంత సర్‌ప్రైజ్ చేస్తుంది అన్నది చూడాలి. సన్ పిక్చర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో దీపిక పదుకొనె ఒక హీరోయిన్‌గా లాక్ అవ్వగా మృణాల్ ఠాకూర్, జాన్వి కపూర్ కూడా నటించే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. పుష్ప రెండు భాగాల తర్వాత అల్లు అర్జున్ నెక్స్ట్ ఏ రేంజ్ ఇంపాక్ట్ చూపిస్తాడన్నది చూడాలి.

# ‘వారణాసి’ వెనుక సైలెంట్ మ్యాన్



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ‘వారణాసి’ సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రీసెంట్‌గా జరిగిన ‘గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్‌తో ఈ సినిమా హైప్ హై రేంజ్ కి వెళ్లింది. గ్లోబల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో మహేశ్ బాబు వేసిన ఒక లేటెస్ట్ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. నేడు రాజమౌళి కుమారుడు, ‘వారణాసి’ సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్.ఎస్. కార్తికేయ పుట్టినరోజు. ఈ సందర్భంగా మహేశ్ బాబు సోషల్ మీడియా ద్వారా కార్తికేయకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కేవలం విషెస్ చెప్పడమే కాకుండా, ఆయన పనితీరుపై మహేశ్ కురిపించిన ప్రశంసలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కార్తికేయను “ది సైలెంట్ మ్యాన్” అని సంబోధించడం విశేషం. “మేము నిర్మించే ప్రతి అద్భుతం వెనుక ఉండే నిశ్శబ్ద శక్తి నువ్వే.. హ్యాపీ బర్త్‌డే కార్తీ” అంటూ మహేశ్ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. అంతేకాదు, “అత్యంత కఠినమైన పనులను కూడా నువ్వు ఎంత సులువుగా, కూల్‌గా చక్కబెడతావో చూస్తుంటే నాకు ఎప్పుడూ ఆశ్చర్యం వేస్తుంది” అని మహేశ్ ఆకాశానికెత్తేశారు. ముఖ్యంగా మొన్న జరిగిన ‘గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్ నిర్వహణలో కార్తికేయ చూపిన పనితీరును మహేశ్ పరోక్షంగా మెచ్చుకున్నట్లు అర్థమవుతోంది. ఈ ట్వీట్‌తో పాటు మహేశ్ షేర్ చేసిన ఫోటో కూడా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో మహేశ్ బాబు క్యాజువల్ లుక్‌లో, క్యాప్ పెట్టుకుని చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. పక్కనే కార్తికేయ ఏదో సీరియస్‌గా వివరిస్తుండగా, మహేశ్ దాన్ని ఆసక్తిగా వింటున్నారు. ఇది ‘వారణాసి’ సినిమా లొకేషన్స్ లేదా ప్రొడక్షన్ పనుల సమయంలో తీసిన ఫోటో అని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోయారు. ‘వారణాసి’ లాంటి గ్లోబల్ ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేయడం అంటే మామూలు విషయం కాదు. రాజమౌళి విజన్ తెరపైకి రావడంలో, ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కబెట్టడంలో కార్తికేయది కీలక పాత్ర. తండ్రి ఆలోచనలకు తగ్గట్టుగా, ప్రపంచ వ్యాప్తంగా సినిమాను ప్రమోట్ చేయడంలో కార్తికేయ ముందుంటున్నారు. ‘గ్లోబ్ ట్రాటర్’ ఈవెంట్ సక్సెస్ వెనుక ఉన్నది కూడా ఈ ‘సైలెంట్ మ్యాన్’ కష్టమే అని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. బయట ఎక్కువగా కనిపించకుండా, తన పని తాను చేసుకుపోయే కార్తికేయను ‘సైలెంట్ మ్యాన్’ అనడం వంద శాతం కరెక్ట్ అని నెటిజన్లు అంటున్నారు. మహేశ్ ట్వీట్‌తో కార్తికేయ టాలెంట్ మరోసారి వెలుగులోకి వచ్చింది. ‘వారణాసి’ టైటిల్ అనౌన్స్‌మెంట్ తర్వాత ఇంత పెద్ద కాంప్లిమెంట్ హీరో నుంచే రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మొత్తానికి మహేశ్ బాబు ‘వారణాసి’ టీమ్ వర్క్ ఎలా జరుగుతుందో హింట్ ఇచ్చారు. మరి ఈ సైలెంట్ మ్యాన్ ఆధ్వర్యంలో ‘వారణాసి’ ఇంకెన్ని రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.

# మోటార్ బైకుల దొంగతనం కేసులో నలుగురి అరెస్ట్

**- పట్టుబడిన వారిలో ముగ్గురు జువైనల్స్ - పట్టుబడిన నలుగురిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది : డి.ఎస్.పి భవ్య రెడ్డి, సి.ఐ జి.ఏ.వి.రమణ, ఎస్.ఐ యు.మహేష్**



**గజపతినగరం/ బొండపల్లి, (రాజధాని వార్తలు):** బొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్ది రోజుల వ్యవధిలోనే నాలుగు మోటారు సైకిళ్ళు దొంగతనాలు జరిగాయని, ఆ దొంగతనాలపై నాలుగు కేసులను నమోదు చేసినట్లు బొబ్బిలి డిప్యూటీ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ భవ్య రెడ్డి విలేకరుల సమావేశంలో తెలి యజేశారు. ఈ బైక్ దొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న బొండపల్లి పోలీస్ తమకు అందిన పక్కా సమాచారం మేరకు గొట్లం బైపాస్ కూడలి వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి నాలుగు మోటార్ వాహ నాలను సీజ్ చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఇదే ముఠాలో ఉన్న మరొక నలుగురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందని డిఎస్పి భవ్య రెడ్డి చెప్పారు. పట్టుకున్న నలుగురిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆ నలుగురిలో ముగ్గురు జువెనల్స్ అని, మేజర్ పడాల జనార్ధన్ అని ఆమె తెలియజేశారు.

ఈ నాలుగు మోటర్ బైక్లలో ఒక పల్సర్, రెండు స్కూటీలు, ఒక స్ప్లెండర్ వాహనము ఉన్నాయని, పట్టుబడిన ముద్దాయిలందరూ విజయనగరం పట్టణానికి చెందిన వారిని డి.ఎస్.పి విలేకరులకు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదే శాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి ఇదివరలో విధించే జరిమానాకి బదులుగా జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనతి కాలం లోనే బైక్ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ, ఎస్సై యు మహేష్, స్థానిక స్టేషన్ పోలీస్ సిబ్బందిని డిఎస్పి భవ్య రెడ్డి అభినం దించారు.

# అనాథ బాలలకు భవిష్యత్తు నిర్మిద్దాం

**- బాల్య వివాహాలు అరికట్టాలి - భేటీ బచావో భేటీ పడావో నినాదం ప్రచారం చేయాలి**

**- మిషన్ వాత్సల్య కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**









**విజయనగరం, (రాజధాని వార్తలు):** అనాథ బాలల సంరక్షణ కోసం గ్రామస్థాయి కమిటీలు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అనాథ బాలల సంక్షేమం పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య కార్యక్రమం కింద జిల్లా కమిటీ సమావేశం కలెక్టరేట్ లో జరి గింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉన్న పాఠశాల్లలో ఇప్పటివరకు మూడు వందల ఎభై మంది విద్యార్థులు బడి మానేశారని వారి వివరాలు సేకరించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ ను అరికట్టేందుకు గ్రామస్థాయి కమిటీలు చొరవ తీసుకొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు అర్థమయ్యేటట్లు వివరించాలని కోరారు. అందుకు భాధ్యత గల సిబ్బందిని నియమించాలని అన్నారు. బాల బాలిక వసతి గృహాల్లో సరైన పౌష్టికాహారం అందించాలని లేనియెడల సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు శిశు గృహం నుండి ఎభై ఆరు మంది చిన్నారులను దత్తత ఇచ్చినట్లు వివరించారు. ప్రస్తుతం శిశుగృహం లో ఐదుగురు చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సమక్షం లో పిల్లలు లేని దంపతులకు ఒక శిశువును బంధుత్వ దత్తత స్వీకారం అధికారికంగా చేశారు. అదేవిధంగా శిశు గృహం సంరక్షణలో ఇద్దరు శిశువులకు దేవాన్షు, శాన్విక అని నామ కరణం చేసారు. గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణప్రసాద్ వారి సమక్షంలో మిషన్ వాత్సల్య పథకంలో తల్లిదం డ్రులను కోల్పోయిన ఎనిమిది మంది పిల్లలతో ముఖా ముఖి కార్యక్రమము నిర్వహించారు. వారి బాగోగులను అడిగి తెలుసు కున్నారు. విద్యాభ్యాసం, ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం పదిలక్షలు రాష్ట్ర ప్రభుత్వం పదిలక్షలు కలిపి 20 లక్షలు వారి ఉన్నత చదువులకు ఇరవై మూడు సంవత్సరాలు దాటిన తదుపరి నగదు వారి ఖాతాల్లో జమచేయబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ పిడి విమలా రాణి, డిఈఓ మాణిక్యం నాయుడు, డిఎంఎచ్ఓ కె రాణి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, డిసిఎల్ ప్రసాదరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీతం కళాశాలలో గణిత శాస్త్ర పరిశోధనా విభాగమునకు గుర్తింపు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో గణితశాస్త్ర విభాగమునకు జేఎన్టీయూ– గురజాడ విజయనగరం పరిశోధనా విభాగము గుర్తింపు లభించి నది. ఇచ్చట అధ్యాపకులు నిరంతర పరిశోధన కార్యకలాపాలు జరుపుతున్నందున ఈ గుర్తింపు లభించినది. ఈ గుర్తింపు పత్రాన్ని జేఎన్టీయూ – గురజాడ విజయనగరం వైస్ ఛాన్సర్ వి.వి. సుబ్బారావు, జేఎన్టియు – గురజాడ విజయనగరం పరిశోధనా విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.స్వామి నాయుడు, సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామ మూర్తి, సీతం డీన్ ఆర్ & డి డాక్టర్ జి.వి ప్రసూనల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సి



పాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మరియు గణిత శాస్త్ర అధ్యా పకులు హర్షం వ్యక్తం చేశారు.

# సాటి మనిషి పట్ల సఖ్యతతో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి

**- షేఖ్ అబ్దుల్ బాసిత్ జమాతే ఇస్లామి హింద్**



**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** ఆదర్శ సమాజం కోసం, శాంతి యుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఆదర్శ పొరుగు వారిగా, పొరుగు వారి హక్కులను నెరవేర్చడం కోసం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యం లో దేశవ్యాప్తంగా ఈ నెల నవంబర్ 21 వ తేదీ నుండి నవంబర్ 30 వరకు నిర్వహించబడుతున్న హం సాయోం కే హుఖుక్ పొరుగు వారి హక్కులు అన్న ఉద్యమంలో భాగంగా పెనగడప పంచాయతీలోని మసీదులో ఆయన మాట్లాడుతూ మనిషి సాటి మనిషితో వ్యవహరించే తీరే నిజమైన ఆరాధన అని, పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో ఉం డగా మీరు మాత్రం మీ భార్య పిల్లలతో హాయిగా తింటూ ఆనందాల్లో తెలిఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అలాగే మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారని దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలి అని అన్నారు. అలాగే బజార్లో ముఖ్యంగా పార్కింగ్ విషయాల్లో ఏదైనా శుభకార్యాలు జరుపుకునే సందర్భంలో కూడా పక్కవారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి అని కోరారు. చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవంచే ప్రమించబడాలి అని అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనంతో మసలుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మాజీద్ రబ్బానీ, మసీదు ఇమామ్ మౌలానా అంజద్, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ రహీం, మైనారిటీ నాయకులు రహీం ఖురేషీ, ఐ ఎన్ టి యు సి నాయకులు రజాక్, షబ్బీర్, షమీం, జానీ బాయ్, టి ఆర్ యస్ నాయకులు హమీద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి 3వ వార్డులో కోటి సంతకాలు కార్యక్రమంలో సిరమ్మ

**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలి నియోజకవర్గం 3వ వార్డులో కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని వార్డు లో గడప గడపకు తిరిగి కోటి సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రజలకనీస హక్కు అని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో 3 వార్డు మాజీ కౌన్సిలర్ ఎల్లాజీ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వి.జగ్గారావు, జి.మధునాయుడు, ప్రజాప్రతి నిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 3వ వార్డులో స్థానిక సమస్యలను పరిష్కరించండి

**- మేయర్‌కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి**

**భీమిలి, (రాజధాని వార్తలు):** జోన్ 3వ డివిజన్లో పలు సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని వాటిని పరిష్కరించి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతూ మేయర్ పీలా శ్రీనివాస్‌కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూక రాజు వినతిపత్రం ద్వారా కోరారు. గురువారం ఉదయం విశాఖ పట్నంలో మేయర్ పీలా శ్రీనివాస్‌ను ఆయన చాంబర్‌లో కలసి గంటా నూకరాజు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన ముందు ప్రస్తావించారు. రెల్లివీధిలో సామా జిక మరుగుదొడ్లు లేక స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీరికి చిన్న చిన్న ఇళ్ళు ఉండటం వలన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు వీలులేకుండా పోయిందని పిల్లలు, మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిదంగా రెల్లివీధి స్మశాన వాటికలో కనీస మౌళిక వసతులు లేవని పార్థివ దేహాన్ని తీసుకొని వెళ్ళుటకు త్రోవ లేదని అక్కడకు వెళ్లే వారికి కనీసం మంచినీరు కూడా లేదని చుట్టూ పిచ్చి మొక్కలు విస్తారంగా ఇన్నాయని దీనిపై సమగ్ర పరిశీలన స్థానిక అధికారులతో చేయించి పరిష్కరించాలని



కోరారు. ఎగువపేట, గొల్లవీధి, నేరళ్లవలస కోలనీ, తోటవీధి, అప్పికొండ వీధిలో సిసి రోడ్లు, కాలువలు వేయించాలని కోరారు. ఈయొక్క పలు సమస్యలు ప్రజలతో సంబంధాన్ని మెరుగుపరుస్తా యని, అందువలన ఈయొక్క సమస్యలను పరిష్కరించి స్థానికులకు అందుబాటులోకి తేవాలని గంటా నూకరాజు కోరారు.

# క్రికెట్లో 'కేథరిన్' విద్యార్థి విజయకేతనం




**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ఈ నెల 3, 4, 5 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 క్రికెట్ పోటీలలో కేథరిన్ జూనియర్ కళాశాల ద్వితీయ ఇంటర్ చదువు తున్న విక్రాంత్ కౌల్ అనే విద్యార్థి విశాఖ జట్టుతో కలసి అద్భుత ప్రదర్శన ఇచ్చి ప్రథమ స్థానంలో నిలవడంలో కీలక పాత్ర పోషించడని కళాశాల అధినేత అలివర్ రాయ్ తెలియచేసారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి క్రికెట్ పోటీ లలో మన రాష్ట్రం తరఫున ఎంపికై విశాఖ జిల్లాకే తలమానికంగా నిలిచాడని, కేథరిన్ విద్యాసంస్థల కీర్తిని విను వీధుల్లో రెపరెపలా డించాడని అలివర్ రాయ్ అన్నారు. ఈ సందర్భంగా కేథరిన్ వ్యాయామ అధ్యాపక హెచ్.ఓ.డి అనిల్ కుమార్, జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన 'విక్రాంత్ కౌల్' ను అలివర్ రాయి మరియు సిబ్బంది అభినందించారు.

# టీ – హబ్‌ను సందర్శించిన డీఎంహెచ్వో తుకారం రాథోడ్

**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన టీ–హబ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ వైద్య సిబ్బందికి సమయ పాలనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రోగులకు రక్త పరీక్షల వివరాలు సమయానుసారంగా, పారదర్శకంగా అందజేయాలని ఆదేశిం చారు. అదేవిధంగా వైద్యశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణ, సేవలపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, డిపిఎంవో మోహన్ ఆర్ ఎం ఒ సీతారాం సూపర్డెంట్ రాధ క్రిష్ణ టీ హబ్ మేనేజర్ తేజావత్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# వేలాది మంది విశ్వాసులను ఆత్మీయంగా బలపరచిన మరనాత మహోత్సవాలు : జె జె వి విజయ్ సామ్యూల్





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, చింతలూరులోని రూపాంతర దేవాలయం బైబిల్ మిషన్ పక్షముగా ఏర్పాటు చేసిన మూడు రోజుల 'మరనాత మహోత్సవాలు(నవంబర్ 18 నుండి 20, 2025) వరకు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. ఈ సభలకు వేలాది మంది భక్తులు హాజరై ఉజ్జీవింపబడ్డారు అని సభల కన్వీనర్ జె జె వి విజయ్ సామ్యూల్ తెలిపారు. తన తండ్రీ అయిన కీర్తిశేషులు రెవరెండ్ జే.ప్రభుదాసయ్య ఆశీర్వాదములు, అలాగే బైబిల్ మిషన్ యొక్క ఆత్మీయ జనకులైన దేవదాసయ్య ఆశీర్వాదములు, త్రియేక దేవుని మెండైన దీవెనలతో ఈ మహోత్సవాలను దేవుడు ఎంతో మహిమకరంగా జరిపించారని నిర్వాహకులు తెలిపారు. మొదటి రెండు రోజులతో పాటు, చివరి దినమైన నవంబర్ 20న కూడా సభను దేవుడు ఆశీర్వాదకరంగా జరిపించారని, ఈ ఆత్మీయ సభల ద్వారా దేవుని స్తుతిస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. మరనాత" (ప్రభువు వచ్చుచున్నాడు) అనే ప్రధాన సందేశాన్ని బలంగా అందించే లక్ష్యంతో ఈ సభలు జరిగాయి అని ఆయా ప్రాంతముల నుండి పిలవబడిన అభిషక్తులైన దైవజనులు హాజరై, చక్కటి మహిమగల వర్తమానాలు అందించారు అన్నారు. ఈ సందేశాల ద్వారా విశ్వాసులైన వారు ఆత్మీయంగా బలపడి, క్రీస్తు రెండవ రాకడకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది విశ్వాసులు ఏకీభవించగా, వారి కోసం నిర్వాహకులు విస్తృతమైన ఏర్పాట్లు చేసి సహకరించిన యూత్, సంఘ పెద్దలకు, సన్నిధి స్త్రీలు, క్వయర్, స్థానిక దైవ సేవకులకు, నాయకులకు, కార్యక్రమం విజయవంతం అవడానికి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా మహా సభలకు హాజరైన ప్రతి ఒక్కరికీ ఆశీర్వాద భోజనాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు రోజులపాటు సభలు జరగడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాలు చింతలూరు ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, విశ్వాసుల మధ్య ఐక్యతను మరింత పెంపొందించాయని ఆయన అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివృద్ధి

## - పక్షం రోజుల్లోనే రూ.25 కోట్ల పనులకు శ్రీకారం : గంటా



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కేవలం పక్షం రోజుల్లోనే నియోజకవర్గంలో రూ. 25 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జీవీఎంసీ 5వ వార్డులో ప్రతిపాదించిన రూ. 6 కోట్ల పనులకు సాయిరాం కాలనీలో గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7 వ వార్డులో రూ.7.3 కోట్లు, 4 వ వార్డులో రూ. 4 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల వంటి పనులు చేపట్టామన్నారు. రూ.3.23 కోట్లతో నిర్మించనున్న చంద్రపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి, కుమ్మరిపాలెంలో రూ.4.5 కోట్లతో ప్రతిపాదించిన ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టామని పేర్కొన్నారు. రూ. 1.4 కోట్లతో సింహాచలం బీఆర్టీఎస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించామన్నారు. అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే జీవీఎంసీ వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.150 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. భీమిలి నియోజకవర్గంలో 2014-19 మధ్యలో రూ. 4,700 కోట్లతో పనులు చేపట్టి అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపించామన్నారు. ఇప్పుడు కూడా అదే స్థాయి అభివృద్ధి చేసి.. 93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు.

**పద్మనాభం ఘాట్ రోడ్డు పట్టుదలతో పూర్తి చేశాం**

2014 - 19 మధ్యలో అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డు పనులు 80 శాతం పూర్తి చేశామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన 20 శాతం పనులు చేయలేక చేతులెత్తేసిందని గంటా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టుదలతో ఘాట్ రోడ్డును పూర్తి చేసి స్వామివారి దీపోత్సవానికి అందుబాటులోకి తెచ్చానని తెలియజేశారు. బుధవారం నాటి దీపోత్సవానికి 2 లక్షల మంది భక్తులు తరలి వచ్చినా ఘాట్ రోడ్డు పూర్తవడం వల్ల రద్దీ పరంగా ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అసంపూర్ణంగా ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయడం కోసం మున్సిపల్ మంత్రి నారాయణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్‌లతో సమావేశం కానున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ గత ప్రభుత్వాన్ని మించిన సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. దేశానికి వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రాకు వస్తే..ఆంధ్రకు వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి భీమిలికి వస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, మాన్యాల సొంబాబు, బోయి శ్రీను, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు, బోయి రమాదేవి, నక్కా శ్రీధర్, ఈగల రవికుమార్, గాడు అప్పలనాయుడు, కె. శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి మోక్షం ఎన్నడు

## - జిల్లా కలెక్టర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినా కదలని పరిస్థితి

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్స్య విగ్రహాన్ని మరచిన నేతలు - కాంస్య విగ్రహానికి అధికారులు పార్టీ నేతలు కదలాలి : అల్లాడి పాల్ రాజ్ డిమాండ్



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటులో జాప్యం జరుగుతుందని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ భద్రాచలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రోజురోజుకి క్షీణించి పోతుందని దానిని దృష్టిలో పెట్టుకొని గతంలో రాజకీయ నేతలు కాంస్య విగ్రహం తీసుకొచ్చారని దానికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఏర్పాటుకి సమ్మతం తెలిపారని బిపిఎల్ కాంట్రాక్టర్కు అప్పుచెప్పారని ఆయన పేర్కొన్నారు అయినా ఇప్పటిదాకా తీసుకువచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతుందని అది సరైనది కాదని ఆయన ఆవేదన చెందారు దీనిపైన ఎక్స్ ఎమ్మెల్యే అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కలగజేసుకుని అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు భద్రాచలం పట్టణంలో ఎస్సీలకు ఏదైనా పని కావాలంటే దాని మీద శ్రద్ధ లేదని కానీ దళితుల ఓట్లు కావాలంటే ఎమ్మెల్యే ఎంపీలకు దళితులపై ప్రేమ చూపించి ఓట్లు వేయించుకుంటున్నారని అలాగే దళితులకి దేవుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి ఎవరు సహకరించట్లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఎక్స్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఎంపీ బలరాం నాయక్ అలాగే అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు పెట్టని పక్షంలో దశల వారి పోరాటం చేయడానికి సిద్ధపడతామని ఆయన తెలిపారు.

# వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టండి : ఆర్.జె.డి విజయభాస్కర్





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పదో తరగతిలో బాగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాశాఖ విశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడి) విజయ భాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్.సి.ఎం. స్కూల్లో నియోజకవర్గ పరిధిలోని గల నాలుగు మండలాల హైస్కూల్స్‌లో 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదివిన విద్యార్థుల కంటే, బాగా వెనుకబడిన విద్యార్థులు విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా 100 శాతం ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ దిశగా ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన్‌రావు, మండల విద్యాశాఖ అధికారులు ఎస్.విమలమ్మ, బి.సాయి చక్రధర్, అల్లు వెంకటరమణ, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సన్యాసిరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సాయి గౌతమి విద్యార్థులు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక సాయి గౌతమి హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఎస్.నాయుడు శుక్రవారం తెలి పారు. విజయనగరం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -17 స్విమ్మింగ్ పోటీల్లో ఎల్. సోహిల్,మోడ్రన్ పెంటాథ్లాన్‌లో బి.సాయికుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.ఎస్.నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

# రైతుల సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో రైతులకు సంబంధించిన కీలక సమాచారం సేకరణకు 24వ తేదీ నుండి రైతు సర్వే ప్రారంభించాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే చేసి రైతుల వివరాలను మీ పేరు కల్టివేటర్ యాప్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రతి సర్వే బృందం ఆరు రోజులపాటు రోజుకు 30మంది చొప్పున, 180మంది రైతులను సర్వే చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 3 లక్షల 55 వేల మంది రైతులు ఉన్నందున సర్వేకు అవసరమైన 2000 మంది సిబ్బందిలో 800 మంది ఇప్పటికే వ్యవసాయ అనుబంధ శాఖల్లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. మిగిలిన సిబ్బందిని సచివాలయాల నుండి కేటాయించేందుకు సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తక్షణమే సిబ్బంది కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. కల్టివేటర్ యాప్ అందుబాటులోకి వచ్చిన వెంటనే సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు సర్వే తప్పనిసరిగా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సర్వేను అత్యంత ఖచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు.

# టీ - హబ్‌ను సందర్శించిన డీఎంహెచ్వో తుకారాం రాథోడ్



**కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన టీ-హబ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ వైద్య సిబ్బందికి సమయ పాలనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రోగులకు రక్త పరీక్షల వివరాలు సమయానుసారంగా, పారదర్శకంగా అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణ, సేవలపై తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, డిపిఎంవో మోహన్ ఆర్ ఎం ఒ సీతారాం సూపర్డెంట్ రాధ క్రిష్ణ టీ హబ్ మేనేజర్ తేజావత్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ అయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది







**అమలాపురం, (రాజధాని వార్తలు):** మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సముద్ర నాచు పెంపకం, పీతలు, రంగు రంగుల ఆర్నమెంట్ చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేసి మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ మహేష్ కుమార్ అన్నారు. సముద్రపు తీర ప్రాంత మత్స్యకారులు, డ్వాక్రా మహిళలు సముద్ర నాచు, పీతలు, ఆర్నమెంట్ చేపలు పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. జిల్లా కాట్రేనికోన మండలం చిర్రయానం తీర ప్రాంతంలో శుక్రవారం తొలి దశలో 12 యూనిట్లుకు సంబంధించి ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సముద్రపు నాచు సాగు యూనిట్లను ఆయన ప్రారంభించారు. సముద్రపు నాచు తయారీ ప్రత్యామ్నాయ జీవనోపాధిగా నిలుస్తుందన్నారు. రెండవ దశలో పది యూనిట్లు పీతలు పెంపకానికి చర్యలు తీసుకుంటామని తదుపరి 7 యూనిట్లు రంగు (ఆర్నమెంట్) చేపల పెంపకానికి శ్రీకారం చుట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 29 యూనిట్లు రూ.11 లక్షల 10 వేల అంచనా వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. సముద్రపు నాచు సాగు యూనిట్‌కు రూ.18,000 పెట్టుబడి వ్యయంగా నిర్ధారించగా దీనిలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ సబ్సిడీగా రూ 11,662 లు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద సబ్సిడీగా రూ. 6,338 లు అందించనున్నారు. దీనికి అదనం గా డ్వాక్రా రుణం కూడా అందిస్తారని తెలిపారు. పీతల యూనిట్‌కు పెట్టుబడి వ్యయం రూ .19,404 కాగా దీనిలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ సబ్సిడీ రూ.19, 404లు లభిస్తుందన్నారు. రంగు చేపల పెంపకం యూనిట్కు లక్ష పెట్టుబడి వ్యయం కాగా, దీనిలో గ్రీన్ క్లైమేట్ సబ్సిడీ రూ. 45,948 లు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.54,052 రాయితీగా లభిస్తుందన్నారు. మత్స్య కార డ్వాక్రా లబ్ధిదారు మహిళలతో మాట్లాడుతూ సముద్రపు నాచు, పీతలు, రంగు చేపలు తయారీ వల్ల కలిగే లాభాలను, ప్రయోజనాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మత్స్య సంపదపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా స్థానికంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ తిలకించి పలు సూచనలు చేశారు. తుఫాన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సముద్రపు నాచు పర్యావరణానికి వ్యవసాయానికి రెండు కోణాల నుండి దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందన్నారు. ప్రకృతి సహజమైన నాచు తయారీకి తక్కువ పెట్టుబడితో అధిక లాభదాయకతను అందించే తాజా వ్యవసాయ అవకా శంగా భావించాలన్నారు. తక్కువ పెట్టుబడితో కేవలం 45 రోజుల కాలవ్యవధిలో అధిక ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. పలువురు శాస్త్రవేత్తల అధ్యయనం తర్వాత అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి సాగు చేపట్టినట్లు తెలిపారు. ఈ సముద్రపు నాచు తయారీకి అనువైన ఉష్ణోగ్రతలు, ఉప్పు శాతం ఉన్న నీటి పరిసరాలలో మంచి ఫలితాలు ఇస్తాయ న్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గంగ పుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆర్థిక వ్యవస్థకు వెన్నె ముకగా మత్స్య పరిశ్రమ నిలుస్తోందన్నారు. మత్స్య ఉత్పత్తులు పెంపు సాంకేతికత ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తూ నీలి విప్లవం సాధించే దిశగా ముందడుగు వేస్తోందన్నారు. గంగపుత్రులందరికీ మత్స్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చేపల వేట నిషేధిత సమయంలో జీవనభృతిని రూ. 20000 లకు పెంచినట్లు తెలిపారు. గంగ పుత్రులకు ఇంధన రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. గంగ పుత్రుల అభివృద్ధి, భద్రత ఆత్మ గౌరవం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలన్నారు. ఈ సాగుకు ప్రభుత్వ పథకాల ద్వారా రాయితీలతో కూడిన ఆర్థిక మద్దతు ఇవ్వబడుతుందని ఈ ఉత్పత్తులను సేంద్రియ ఎరువుగా భూసారాన్ని పెంచుతుందన్నారు. ఈ ఉత్పత్తుల వల్ల మొక్కలకు తెగుళ్లను తట్టుకునే శక్తి లభిస్తుందని పశుగ్రాసంగా చేపలకు కోళ్లకు మేతగా నాచు ఉపయోగపడుతుందన్నారు. ఇందులో ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయని వీటితో ఔషధ పదార్థాలు పోషక పదార్థాలు తయారు చేయవచ్చునన్నారు. ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ సముద్రపు నాచు కార్బన్ ఆకర్షించి నీటిని శుభ్రం చేయడంలో సహాయపడి సముద్ర జీవులకు కార్బన్ ముప్పును తగ్గిస్తుందన్నారు. తీర ప్రాంత మహిళలు మత్స్యకార కుటుంబాలకు భరోసా ఇవ్వడమే కాకుండా వేగంగా ఆదాయ వృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. డ్వాక్రా సంఘాలకు ఈ సాగుకై రుణాలు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎ పి డి జయచంద్ర గాంధీ, మత్స్య శాఖ ఏడి వర్ధన్, ఎఫ్ డి ఓ.కె చలపతి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత త్రాగునీరు నుంచి విముక్తి కల్పించండి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో కలుషిత త్రాగునీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొద్ది నెలలుగా ఈ సమస్య ఉన్న పంచాయతీ అధికా రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు కలుషిత త్రాగునీటిపై శుక్రవారం విలేకరుల వద్ద వాపోయారు. పంచాయతీ అధికారులు కొళాయిల ద్వారా అందించే త్రాగునీరు రోజుకొక రంగులో వస్తుందని, ఆ నీరు త్రాగాలంటే భయమేస్తుందని అన్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన వారు వచ్చి చూసి వెళ్ళిపోవడం తప్ప పరిష్కారం ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొళాయి పైపులైన్లకు ఎక్కడో లీకులు ఏర్పడినట్లు చెబుతున్న ప్పటికీ వాటిని సరి చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు భావిస్తున్నారు. అలాగని తమ ఇళ్లలో తాము పరిసరాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటున్నామని, ఇలాంటి కలుషిత త్రాగునీరు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్టు గ్రామంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుభ్రమైన రక్షిత జలాలను అందించి తమ ఆరోగ్యాలను కాపాడాలని కట్టమూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తాం : మాజీ ఎంపీ అనురాధ



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం సూర్య నగర్‌లో శుక్రవారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పేద మధ్య తరగతి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందకుండా కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, రెడ్డి సత్య నాగేంద్రమణి, చెల్లుబోయిన శ్రీను, వంటెద్దు వెంకన్న నాయుడు, ఇళ్ల శేషారావు, నాని రాజు, గొవ్వాల రాజేష్, వంగా గిరిజ కుమారి, దూడల ఫణి, సుధా గణపతి, ఖాదర్, మద్దింశెట్టి ప్రసాద్, భరణి బాబు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan